# మాయ వేడి

"హలో హలో! .... చీఫ్ కెమిస్టుగారు న్నారా?"

"ఎవరండీ? .... వున్నారు .... ఎవరు మాట్లాడుతూంట?"

"సరోజినిని....నిర్మలా నర్సింగ్ హోమ్....డాక్టరుని"

"డాక్టరుగారా?!...నమస్కారఁవమ్మా. ఏవిఁటమ్మా....అంత అర్జెంటా?....ఫోం చేస్తున్నారు...."

"హాఁ .... అబ్బబ్బ! .... ఎవరండీ మీరూ?....అర్జంటే....కెమిస్టుగార్ని పిలవండి ముందూ....సిటీ జ్యూయలర్సులో."

"ఆఁ....ఏఁవంటారూ...."

"సిటీ జ్యూయలర్స్ .... బంగారం షాపులో....వాళ్ళావిడ ఫెయింటయిపోయేరు .... ముందాయన్ని పిలవండి ప్లీజ్...."

"ఏవిఁటీ!....వాళ్లావిడా! .... ఫెయింటయిపోయేరా!....బలేబలే బాగుందమ్మా బాగుంది."

"ఏవిఁటండీ మీ ధీమా మీరూనూ?... యింతకీ మీరెవరూ?"

"కెమిస్టుగారు మా వారే .... ముద్దకుడుంలా నిక్షేపంలా వున్నాను....ఎవర్ని చూసి ఎవరనుకున్నారో ఏఁవో" అని పక్కున నవ్వుతుఁటూ ఫోన్ చేతిలో వుంచుకునే "ఇదిగో .... ఏవండోయ్.... మిమ్మల్నే .... బంగారం షాపులో మీ భార్యామణిగారు మూర్ఛబోయేరట విన్నారూ?" నవ్వాపుకోలేక తుళ్ళిపోతోందాయిల్లాలు.

ఫోనులో ఆ నవ్వు వినబడి 'హాఁ!" అని నిర్ఘాంతపోయింది సరోజిని.

పెళ్ళి కాకుండా వుండిపోయి సంపాదిస్తున్న ఆడదంటే అందరికీ పెరట్లో కట్టేసుకున్న కామధేనువు. ముంగిట్లో ముచ్చటగా, పచ్చ పచ్చగా చిగురించి కోరికలు గుమ్మరించే కల్ప వృక్షం. చెబుతున్నకొద్దీ చుక్క చుక్కా పీల్చి పిప్పి చేస్తారు. తెగ బోలెడు గడిస్తున్నా చేతికి వాచీ, మెడకి స్టెతస్కోపే ఆభరణాలు సరోజినికి. పండగలంటే, పబ్బాలంటే ఆ యింట్లో అందరి మురిపాలూ సరోజినే చెల్లించాలి మరి.

"పాపమెడ బోసిగా వుండిపోయింటే అక్కా....వెర్రి ముండ....చేతి గాజులు మరీ బొత్తిగా అరిగి బద్దలైపోయేయి.... బారసాలకి కూడా చిన్నఁఎత్తు బంగారానికి నోచుకోలేదు. అమ్మగారింటి ఆశ అంతలా వుంది మరి. మా ఆడబొడుచులు కాకుల్లా పొడి చేస్తున్నారే" నిష్ఠూరంగా ఉత్తరం రాసింది చెల్లెలు.

తన కళ్ళముందే పెరిగి పెద్దదైంది గుంటపాప!.... పెళ్ళవగానే, కడుపు పండ



గానే ఎంత గడుస్తనం పెరిగిందీ'.... ఎంత ఆరిందా అయిపోయిందీ!....బెల్లం వుంటే చీమలు తియ్యా తియ్యగా చేరి ముద్దాడతాయి....లేకపోతే కుడతాయి.... పెడితే మేతా....లేదంటే కూతా....హుఁ! మమతలూ .... మమకారాలూ! — నవ్వు కుంది సరోజిని.

ఎప్పుడూ రోగాలూ, మందులూ, ఆస్పత్రీ....మరో లోకంలేదు. పిచ్చెత్తి పోతోంది. ఆలా ఓ మారు బజారుకి వెళ్తే కొంత మార్పైనా వుంటుందని పించింది. పండక్కి వస్తూనే పాపని చేతిలో పెడు తుంది చెల్లెలు. పోనీ పాత చంద్రహారం చెరిపించి పాపకి చిన్న గొలుసు, రెండు జతల గాజులూ చేయిద్దామని పిటీ

ఎం. రామకోటి

జ్యూయలర్స్‌కి బయల్దేరింది సరోజిని. గీటు చూసి, ఉల్లాకు వేయించి కరిగించడానికి పంపేడు షాపువాడు. అదో పెద్దతతంగం. అన్నీ అయి మచ్చు ముక్క చేతికొచ్చే సరికి అరగంట దాటుతుంది.

గాజు షో కేసుల్లో నీలం మక్మల్ దిళ్ల మీద రవ్వలనెక్ లెసులూ, రాళ్ళదుద్దులూ, నవరత్నాల ఉంగరాలూ, రకరకాల గొలుసులూ, నీలాకాశంలో చుక్కల గుత్తుల్లాగ అవి చెదిరి చేరిన మల్లెల మాలల్లాగ ధగ ధగా మెరిసిపోతున్నాయి. అవి చూస్తూ తన మెడకూడా బోసిగా వుండిపోయిం దనుకుంది సరోజిని. మొగుడూ, పిల్లలూ యిల్లూ, సంసారం తన బతుక్కి లేవుకదా! ఒక్కమారు మనస్సు కలుక్కుమంది. మరుక్షణం పిచ్చి పిచ్చి ఆలోచనలనుకుని తోసి పారేసి నవ్వుకుంది. పుస్తెలతాళ్లూ, వల్ల పూసల హారాలూ. బొట్లగొలుసులూ, మలక తాళ్లూ పచ్చగా కన్నుల పంటలా గాజు పంజరాల్లో ఉయ్యాలలూగుతూ పొగసలొలకబోస్తున్నాయి. ఒకటీ ఒకటీ తీరికగా పట్టి పట్టి చూస్తోంది సరోజిని.

"సార్ సార్!....అమ్మగారు కారు దిగుతోంది....సూడండి సార్" ఒగర్చు కుంటూ షాపు కుర్రాడు కౌంటరు దగ్గర కొచ్చి షాపువాడి చెవిలో ఏదో గొణిగేడు.

"ఎవరూ!? .... మీనాక్షమ్మే!....రానీ రానీ" అని ఏదో నిశ్చయానికొచ్చినట్టు క్షణంగా వీధి గుమ్మంలోకి తొంగిచూసి "ఒరే దాసూ!....యివాళ పిట్ట పడిందిలే వల్లో....ఎందుకేనా మంచిది....ఓకన్నే సుంచు....జాగర్త సుమా .... కళ్ళల్లో దుమ్ముకొట్టి, తుర్రుమంటుంది." అని రామదాసుని హెచ్చరించి....

"ఇప్పుడే వస్తాను....మీరు చూస్తుం డండమ్మా" అని సరోజినితో చెప్పి వీధి గుమ్మందాకా ఎదురు వెళ్ళేడు షాపువాడు.

డ్రైవరుకి దబ్బిచ్చి ఏదో పురమా యించి కారుని పంపేసి పైట ముందుకి లాక్కుంటూ షాపు మెట్లెక్కుతోంది మీనాక్షమ్మగారు.

"నమస్కారవమ్మా....బాగున్నారా?. బొత్తిగా మా మీద సీత కన్నేసేరు.... రండి రండి....బాబుగారు ఒక్కమారు దయ చేయించేరుకారు షాపుకి" అని నవ్వుతూ పలకరించి....

"ఆఁ...చెప్పండి....కాఫీవా....టీవా... బోర్నవీటావా .... కూల్‌డ్రింకా .... ఏం తీసుకుంటారో సెలవియ్యండి .... ఒరే దాసూ!....అమ్మగారికేంకావాలో చూడూ" అని గావుకేకలేసేడు షాపువాడు.

హనుమంతుడిలా కుప్పి గెంతులేసు కుంటూ వచ్చి చేతులుకట్టుకుని మరీ నించు న్నాడు రామదాసు.

"ఆఁ....ఏవిటో...యీ షాపింగులకి ఆయనకి తీరుబడేదండీ?....యింటికొచ్చే సరికే రాత్రి తొమ్మిదీ పదీ అయిపోతుం టేనూ....అన్నీ నేను చూసుకోవలసిందే. ఏ డ్రింకులూ వద్దు కాని....చూడండి.... యింకా చాలా పన్లుండిపోయాయి....మా

యాంజనేయులుగారి పిల్ల పెద్దమనిషైందట.... ఏదో ఫంక్షనూ....చదివింపులూ....యిస్తి వమ్మా వాయినం, పుచ్చుకొంటి వాయినం అన్నట్టు, వీటికి అంతూ పొంతూ లేదు. ఏవీ గొలుసులు చూపించండి....నులక తాళ్లు చాల్లేదురూ" అని జోళ్ళు టకటక లాడించుకుంటూ పైటకొంగు గుప్పిట్లో ముడుచుకుని స్వంత షాపులాగ చనువుగా ముందుకి వెళ్ళిపోతోంది మీనాక్షమ్మగారు.

చెవులమీంచి ఒక పాయ, రవ్వల బుద్దుల తళతళలు కనబడీ కనబడనట్టు మరో పాయ తీసి వెనక బన్ పెట్టి గోపురంలా ముడి చుట్టింది. పాపిటమధ్య ఎర్ర జీర, మధ్య కాణీ అంత కుంకం ముద్ద అద్దింది. మెడలో పుస్తెలనానూ, రవ్వల నెక్లెసూ, చేతులకి పచ్చలుతాపిన గాజులూ అన్నీ కలిసి ఛాయపసుపులాంటి ఒంటి మీద జిగ జిగ లాడుతున్నాయి. చేతిలో ఊరగాయల సంచిలాగ నల్ల రెక్సిన్ హేన్డ్ బేగ్ యాదాలాపంగా వూపుకుంటూ జరితారు బుటాల బనారసు పట్టుచీర గర గరలో, ఎండుటాకులమీద చెంగుమని దూకే బంగారు మాయలేడిలా గొలుసుల బీరువా దగ్గరకి వెళ్ళిపోయింది మీనాక్షమ్మ గారు. అందరూ ఒదిగి తప్పుకున్నారు.

ఇదేదో పెద్ద బేరంలా వుందని కొంచెం పక్కకి తప్పుకుంది సరోజిని.

స్వయంగా బీరువా తలుపు తీసుకుని గొలుసులు చూస్తోంది మీనాక్షమ్మగారు. వెయ్యికళ్ళు పెట్టుకుని చూస్తున్నాడు షాపు వాడు. పదివేల కళ్లు పెట్టుకుని పరకాయిస్తు న్నాడు రామదాసు. గూడుకోసం సమయం దొరికినప్పుడు చక ఛకా పుల్లా పుడకా ఏరి ముక్కున కరచుకునే పిచ్చుకలాగ, ఒడుపుగా గొలుసులు ఏరి, ఎంచి పక్కన పెట్టి మార్చి చూసి మూడు ముక్కలాటలో పేక ముక్కల్లాగ వేళ్ళ మీద తిప్పేస్తోంది మీనాక్షమ్మ. గొలుసు తియ్యడం. వేళ్ళమధ్య తిప్పి జార్చడం కనికట్టులా లిప్త పాటులో జరిగిపోతుంటే అంత చలాకీగా పరుగులెత్తలేక షాపు వాడుకళ్ళు గిజగిజ గింజుకుంటున్నాయి. కొంచెం వదులుగా జారిన పైట మరుగున కౌంటరు బల్లమీద స్వాతి వానకోసం ఎదురు చూసే ముత్యపు చిప్పలాగ హేన్డ్ బేగ్ నోరు తెరచుకుని ఆవలిస్తోంది. మీనా

---

రామాయణంలో మాయలేడి బంగారు వన్నెతో సీత కంటపడింది.

కలియుగంలో లేళ్ళ రూపంలో మాయలేళ్లు లేకున్నా, మోజు మాత్రం బంగారం వైపే మొగ్గుతూంది. నాటికి నేటికీ రావణాసురుడి లాటి పాత్రల్లో మార్పేమిటీ ?

---

క్షమ్మగారి గుప్పిట పడలుతోంది. పైట కొంగు బిగువు వదులు వదులుగా తగ్గుతోంది. గుప్పిట మళ్ళీ బిగుస్తోంది. మెరుగు బాగుందో లేదో చూస్తున్నట్టుగా, గొలుసు పైట గుప్పిటదాకా ఎత్తి వెలుగులో ఆడించి చూసి పట్టుకి ఏమాత్రం వుంటుందా అన్నట్టు, గుప్పిట మూసింది. కను రెప్ప పాటులో రెండు గుప్పిళ్ళూ ఒక్కమారు పట్టు వదిలి మళ్ళీ బిగుసుకున్నాయి. పైట వెనక ఏదో గిల్లు గిల్లుమంది. పైట బిగియగానే చెంగు మాటున హేన్డ్ బేగ్ చినుకుపడ్డ మత్యపు చిప్పలా టప్‌మని గుప్‌చిప్‌గా నోరు మూసేసుకుంది. గుప్పిట విడి మామూలుగా వేళ్ళమీద మళ్ళీ గొలుసు వేలాడుతోంది. తళుక్కుమని మెరుపు మెరిసినట్టు కళ్ళు చీకట్లు కమ్మేయి షాపు వాడికి. ఏం జరిగిందో పసిగట్టలేక తెల్ల మొహం వేసేడు.

"అబ్బే....బొత్తిగా నాసిగా వున్నాయండీ యివ్వటానికి బాగుండవు బోపీ ఆర్డ శి స్తే ఎప్పటికివ్వగలరూ?" అని గొలుసు బల్లమీద పడేసి పైట సర్దుకుంటూ బేగ్ కోసం కౌంటరు మీద చూసి కనబడక "అరెరె....నా హేన్డ్‌బేగేదీ?" అని ఖంగారుపడిపోయి అటూ యిటూ బెదురు చూపుల చూస్తూ చిందులు తొక్కుతోంది మీనాక్షమ్మగారు.

"ఇదిగోనండమ్మగారూ ... ఎందుకలా గంగవెర్రెత్తిపోతున్నరూ నా దగ్గరుంది" అని హేన్డ్ బేగ్ వూపుతూ ముందుకొచ్చేడు రామదాసు.

"నా బేగ్ నువ్వెందుకు తీసేవ్?.... యిలా తే."

"కేటుగాళ్లుంటారమ్మా. కేడీ నా కొడుకులు కంట్లో కనుమాయం వేసేస్తుంటరు. ఎందికేనా మంచిదనీ ఒకన్నేసి కాపలాకాసినాను."

"ఆఁ...ఆఁ....అలాగా?" గట్టివాడివే సిసింద్రీలాగున్నావే.చాల్చాలు యిచ్చేయి" అని రామదాసు చేతిలో బేగ్ లాక్కుపోయింది మీనాక్షమ్మగారు.

---

"తినటం విషయంలో కూడ సభ్యతా సంస్కారములు యెక్కువగా రాణిస్తాయి."

—ఓవిడ్.

---

"అంతకంగారెందుకమ్మా" అని మీనాక్షమ్మ చేతిని తప్పించుకుని వెనక్కి తగ్గి "నాకెందుకమ్మా మీ సంచీ.యిదిగో ఒక్కనిమేటమ్మగారూ." అని బేగ్ నోరు సాగదీసి బంగారం మలకతాడు పైకి తీసి "ఇది మాదమ్మా తవఁరిదీ" అని షాపు వాడికేసి చూసి నామస్తా 'మా సావుకారు గారు సోగ్గా బీరువాలో తగిలించుకుని గట్టిగా తాలం ఏసుకున్నారు. అర్నడిగి తీసుకోండి."అని హేన్డ్ బేగ్ మీనాక్షమ్మకి అందించేడు రామదాసు.

షాపువాడు కంగారుపడిపోయి బీరువా

తలుపు తెరిచి వేళాడుతున్న గిల్టు గొలుసు చూసి తెల్లబోయేడు.

"వాట్! ఓరి గుంట వెధవా! పెద్దా చిన్నా లేకుండా నోటికే దొస్తే అడిగు స్తావూ? వేలేడు లేవు. వాకు దొంగతనం కడతావా? నేనెవరనుకున్నారా స్కౌండ్రల్?" అసలు నా బేగెందుకు ముట్టుకు న్నావూ? నువ్వెవడవురా నా బేగ్ తడంవ డానికి? బేగ్‌లో గొలుసునాది గుంట వెధవా! నిన్నేం చేస్తానో చూడు ఏదీ ఫోనూ? పోలీసుల్ని పిలవండి యిలాంటి దొంగ వెధవలంంటే" రెచ్చిపోయి పిచ్చి కేకలేస్తూ అమ్మవారు పూనినట్టు శివాంలా డుతూ ఫోను అందుకోబోయింది మీనా క్షమ్మ "తమకెందుకమ్మా ఆ శ్రమ? నేనే పిలుస్తాంకండండి. పెద్దమనిషికదా అని మర్యాదిస్తుంటే యిదేంపనమ్మా ఎంత మందిని ఎన్నాళ్ళిలా మోసంచేస్తారమ్మా?" అని పోలీసుస్టేషనుకి డయిల్ చేస్తున్నాడు షావువాడు.

"ఓ లమ్మో లమ్మో! పట్టపగలే ఎంతి ద్దూరం ఆడకూతురే ఏటీ! ఎంతకి బరి తెగిపోనాదీ" అని ముంజేతి మీద పీశెడు వెండి కడియం పైకి ఎగ దోసుకుంటూ గంప నంక నెత్తుకుని మెడలో పట్టెడా, అడ్డిగలూ, నాను పేటా వున్నాయా లేవా అని అనుమానంగా తడిమి చూసుకుంటూ "హవ్వ....అవ్వ!.... ఆ పరుకూ సీరా సూపినా?...పేద్దమారాపీ గోరను కున్నను ఏం బడాయిలో లమ్మా....పెద్దోలంట పెద్దలు జాతికే నేటి? మరి పీతికో?.... సెస్సె ఎదవ బతుకు. మాఁవెరగఁమ్మా యీ పోకులూ దొంగ బతుకులూ" అని అసహ్యించు కుంటూ మెడలో బంగారం, పెరిగి పోయిన శరీరం కుంగ దీస్తుంటే లేవలేక దవడలు నొక్కు కుంటూ అవస్త పడుతోంది అనకా పల్లి గైరమ్మ.


సిగ్గు పడిపోయి కుంచుకు పోతోంది మీ నాక్షమ్మ. మొహం జుమ్మనిపోతోంది.

"ఓసి దీనిసిగ్గు బొగ్గులవ్వా! ఆ వేషం ఆ బుద్ధులూ! ఛీ ఛీ తలెత్తుకో కుండా అందరి పరువూ తీసింది" వస్తువులు కొను క్కోడాని కొచ్చిన నలుగురు ఆడవాళ్ళూ నానామాటలూ అనేస్తున్నారు గైరమ్మ మాటలకి వుడుక్కుని.

పోలీసు స్టేషను ఫోను మోగుతోంది. తల కొట్టేసినట్టయిపోయింది మీనాక్షమ్మకి గుండెలు దడదడ లాడేయి. బండారం బట్టబయలై పోయింది. కళ్ళు తిరుగుతు న్నాయి.

"హలో హలో....ఎస్ సార్! వన్ టవునా?" ఫోనులో పోలీసు వాళ్ళని పలక రిస్తున్నాడు షావుకారు.

పిడుగుపాటుకి ఫెళ్ళున విరిగిపడి పోయిన మర్రిచెట్టులా కుప్పలా కూలి పోయి స్పృహ తప్పి పడిపోయింది మీనా క్షమ్మ. నేలమీద గడ్డిపరకలా పొర్లాడు తోంది మేరు శిఖరం మించికాలుజారిఒక్క మారు పెంట కుప్పలో కూరుకుపోయింది. మనిషంత మనిషి హఠాత్తుగా తెలివి




తప్పిపడిపోతే చూసి పక్కనున్న డాక్టరు సరోజిని గతుక్కుపడింది.

నీళ్ళు తెప్పించి మొహం మీద జల్లి పైట చెరగుతో విసురుతూ.

"పాపం....ఎవరండీ?.... మీకు తెలుసనుకుంటానూ!" అని జాలి పడుతూ షాపు వాడి చేతిలోంచి ఫోను అందుకుని దించేసింది.

"సిరామిక్స్ కంపెనీ .... సిరామిక్స్ కంపెనీ చీఫ్ కెమిస్ట్ గారి తాలుకా అని చెబుతుందేదమ్మా....అంతకన్న మాకూ తెలీదూ" అన్నాడు షాపువాడు సమయానికి డైరెక్టరీ పక్కనున్నందుకు నిబ్బర పడుతూ.

"డైరక్టరీ తీసి ఫోను నెంబరు చూడండి. .... అంచి టైము కదా.... యింట్లోనే దొరకొచ్చు....చూడండి".

"ఆఁ....ఆఁ...." అని గబ గబా డైరక్టరీ పుస్తకం తిప్పిచూసి "దొరికిందమ్మగారూ....త్రీ....ఫోర్...నాట్ నైన్" అన్నాడు షాపువాడు పుస్తకం మూసేస్తూ.

ఫోన్ చేసింది సరోజని. నిర్ఘాంత పోయి గుడ్లు మిటకరించి షాపు వాడి మొహంలోకి చూస్తోంది.

"ఏంటమ్మా ఫోను దించేసేరూ?.,అలా చూస్తున్నారేంటీ?!" అన్నాడు షాపు వాడు తలా తోకా అందక

"అబ్బే... ఏం లేదండీ....కెమిస్టు గారి

భార్యే అందుకున్నారు పోను" అంది సరోజిని తెప్పరిల్లి.


"కెమిస్టు గారి భార్యా!....అమ్మో!.... అయితే ఆరి తాలూకన్నమాట అబద్దం లే!?.. యిదెవర్తో జగజ్జంత్రీ లాగుందే?" గుండెలు బాదుకున్నాడు షాపు వాడు.

"ఎన్నాళ్ళ నుంచెరుగుదు రావిడనీ?"

"ఆరేడు నెల్లవు తుందమ్మా .... కెమిస్టు గారి తాలూకంటే అవును కాబో సనుకున్నాం...వారం రోజుల కింద జవాన్ మల్ గారి షాపు కెళ్ళి గొలుసు చూపి ఎళ్లిపోయిందంట...తరవాత చూసుకుంటే బంగారం నులక తాడు బదులు గిల్టు గొలు సుందంట.... మా అందరికీ జవాన్ మల్ పోను చేసేరు.... ఎప్పుడొచ్చినా నులక తాడులూ, పుస్తెలనానునే చూస్తుంది.... అవే కదమ్మా డిజైన్లుండవూ? ....అన్నీ ఒక్క లాగే వుంటాయి మరి .... మార కానికి సులువు....యి వాల మొత్తానికి మారావుం దాసుగాడు పట్టేసేడు" అని తన గొలుసు దక్కినందుకు మురిసి పోతూ చేతులు నలుపు కున్నాడు షాపు వాడు.

'మరైతేయింకేం? .... ఎలాగా పిలి చేరుగదా....పోలీసు వారికి అప్ప జెప్పే య్యండి....అన్నీ వాళ్ళే చూసుకుంటారు" అంది సరోజిని ఏ వంటాడా అని షాపు వాడి మొహంలోకి చూస్తూ.

"కోపంలో ముందల అలాగే అను కున్నానమ్మా.... మంచి పని చేసేరు.... పోను డించేసేరు....అల్లకి గాలి తగిల్తే సాలు .... ఏకౌంట్లనీ, ఎరిఫికేసన్లనీ.... దొంగ బంగారం, బిస్కత్తుల బంగారం వనీ ఎక్సయిజోల్లూ....కస్టము సోల్లూ.... పోలీసోల్లూ అంతా గూడు పుటానీ అయి పోయి మా ప్రాణాలు జుర్రేస్తారు.... కొట్టు కొట్టంతా దోచేసుకుని పంచేసు కుంటారు. యిది కూడా దక్కదు..మాలో సుగులు మాయి....అన్నీ సరిగ్గా చేస్తే.. టేక్సులూ మామూళ్ళు పోను మా కేటి మిగులుద్దీ?....నోటమ్మటే....ఏలు చూపిస్తే బాలు వంద మింగేస్తారు..రా బందులు!" తేలు కుట్టిన. దొంగ లాగ కక్కా లేక మింగాలేక ఏం చెయ్యడమా అని నీళ్ళు నవ్వుతున్నాడు షాపువాడు.



"సరే లెండి .... " అని పచ్చేసి "ఎవరేనా వస్తే మా నర్సింగ్ హోమ్‌లో వుందని చెప్పండి" అని గాజులూ, గొలుసూ బెత్తాయించి ముచ్చు ముక్క, చీటీ తీసుకుని షాపు వాళ్ళ సాయంతో మీనాక్షమ్మని తన కారులో పడుకో బెట్టి, డ్రైవు చేసుకుని నర్సింగు హోమ్‌కి వెళ్లి పోయింది సరోజిని

"నర్స్!"

"ఎస్ మేడమ్"

"కొత్త పేషెంటెలా వుందీ?....

"యింజక్షనిచ్చేవా?"

"యిచ్చేను మేడమ్.... మగతగా వుంది....షాక్‌లోంచి పూర్తిగా తేరుకో లేదు ..ఏదో మూలుగుతోంది.

"పల్సూ బీపీ .. టెంపరేచరూ చూసేవా?... ఓకే?

"ఎస్ మేడమ్ .. ఎవ్విరిథింగ్ నార్మల్"

"కీప్ ఏనై ఆన్ హెర్ ...బీ కేర్ ఫుల్ పెక్యూలియర్ కేసు ...ఎవరేనా వస్తే మాత్రం నా దగ్గిరకి పంపు" అని యీవినింగు రౌండ్సు పూర్తి చేసుకుని, ఓవరాలూ, స్టెత్తూ బల్ల మీద పడేసి లోషను బేసినులో వచ్చు రుద్దుకుని చేతులు కడుక్కుని టర్కీ టవలుతో తుడుచు కుంటూ నర్సుకి చెయ్యవలసిన వన్నీ పురమాయించింది సరోజిని.

"హమ్మయ్య!" అని ఊపిరి పీల్చుకుని బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంది నర్సు వెళ్ళిపోయింతరవాత.

వరండాలోకి రాకింగ్ చైర్ యీడ్చుకుని పొగలు కక్కుతున్న కాఫీ ఫ్లాస్కులోంచి పోసుకుని కొంచెం కొంచెం చప్పరిస్తోంది.

పొద్దుకూకుతోంది. బరువుగా కొమ్మ మీద వాలిన ముద్ద బంతి పూవులా దుమ్ము రేగి ఎర్రబారిన సూర్య బింబం కొండ మీద కుంగి పోతుంది. కొండా కోనా, ఊరూ ఉప్పుటేరూ అన్నీ గుప్పు మంటున్నాయి. పారాణి పరదొచ్చి ముంచు

"పొదుపుని ప్రేమించటము కూడ ఒక గొప్ప సుగుణమే"

—బెర్నార్డ్‌షా

కొస్తున్నట్టు, గాలి దుమ్ముకి చెల రేగిన పండు నారింజ రంగు రంగుల తుంపరలలో జలకాలాడి తళ తళ లాడి ముస్తాబవు తూంది వరండా. తోడు లేని సంజ కాంతలా దిగులుగా ఆకాశంలోకి వెలితి చూపులు చూస్తోంది సరోజిని. మంద మరుపుగా ఏదో ఆలోచిస్తోంది.

"అన్నీ వున్న వాళ్ళకి యిదేం పోయే కాలం!? వస్తువులూ వాహనాలూ చూస్తే పెద్దింటి దానిలా వుంది. .... యిదేం రోగం!? .... క్లెప్టోమేనియా కాదు కదా" కొంత మంది వున్న వాళ్ళకి అదోముచ్చట ....జమీందార్లకి.... మహారాణులకి....

మంత్రుల పెళ్ళాలకి ఆ జబ్బు ప్రకోపం మరీ ఎక్కువట ...చూస్తుండగానే ఎదటి వాళ్ళకి ఎలా మస్కా కొట్టేస్తున్నావో చూడు అని వాళ్ళ తెలివి తేటలకి వాళ్ళే మురిసి పోవడం....ఏమిటో అసరదా? . మనిషికో పిచ్చిరా బాబూ. వున్న వాళ్ళేం చేసినా ఫరవాలేదు....లేక చేస్తారా?.... ఎంత మాట! ..అదో విలాసం . .హుఁ!. దొరికిందాకా వృత్తి. దొరికి పోతే ఆట. అదే కడుపు కక్కుర్తి కోసం పాపం ఎప్పుడేనా ఏదేనా చేస్తే అది క్రీడాకాదు విలాసమూ కాదు. పెద్దనేరం. ఆకలి నేరం కాదూ మరి? అయినా నా పిచ్చి కానీ ... లేని వాళ్ళకి క్రీడలేమిటి విలాసాలేమిటి? నా మొహం!''.. వెక్కిరింతగా వంక నవ్వు నవ్వుకుంది సరోజిని.

మీనాక్షమ్మ జ్ఞాపకానికొచ్చి ఎలా వుందో చూదామని పించి గదిలోకి వెళ్ళి చూసింది ఆకు పచ్చ రగ్గులో మెత్తగా ముడుచుకు పోయి డన్ లప్ పరుపు మీద మత్తుగా హాయిగా నిద్రపోతోంది మీనాక్షమ్మ. పసరు పచ్చిక పట్టు పొత్తిళ్ళలో మై మరచి బొమ్మ పిలిపోయింది రంగారు బంగారు మాయలేడి. సంజ రంగుల జడి వాన వెలిసింది. చీకట్లు ముసురు కొస్తున్నాయి. దీపాలు వెలుగుతున్నాయి. టేబిల్ మీద ఫ్యాను జంయి జంయిమని తిరుగుతోంది. పక్కనే వున్న 'లైఫ్' పత్రిక రెప రెప లాడింది. ప్రతిక అందుకుని కుర్చీ ముందుకి లాక్కుని రంగు రంగుల బొమ్మల్ని చూస్తోంది సరోజిని.

చలి కుంపటి వెచ్చదనంలో నిండుగా గుబురుగున్న మావిడిలా అటూ యిటూ పెళ్ళాం పిల్లల్ని పెట్టుకుని యిల్లూయిల్లాలూ అన్న తృప్తి మొహం అంతా నిండి పోయి సోఫాలో కునుకుతూ ఎదురుగా టెలివిజన్‌లో సినిమా చూస్తున్నాడో సంసారి. మొక్కజొన్న పీచులాగ రేగి పోయి కళ్ళలో పడుతున్న జుత్తు ఎగ దోసుకుంటూ, మిగల ముగ్గిన ఏపిలు పళ్ళ లాంటి బుగ్గల తల్లి బుగ్గల మీద మోపి మెడ మీద బుల్లి చేతులు చుట్టేసుకుంటు న్నారు పిల్లలు కొంచెం ఎదిగిన కుర్రాళ్ళు ఎర్రగళ్ళ చొక్కాలు తొడుక్కుని, స్పోర్ట్సు నిక్కర్లు వేసుకుని ఆట విడుపు దొరకుతుందా భూమిని ఫుట్ బాల్ చేసి ఆడుకుందామా అన్నట్టు, ముందుకి దూక బోతున్నారు, పిల్లల కోడిలా మొగుడి పక్కన ముడుచుకు పోయి ముడుకుల మీద గౌను కిందకి సాగదీసుకుంటూ చంటి వాడి తల నిమురుతోంది యిల్లాలు. ముచ్చటగా మొగుడూ పెళ్ళాం, దానిమ్మ గింజల్లాంటి పిల్లలూ వెచ్చటి యిల్లూ, పచ్చని సంసారం-ఆబొమ్మ మనస్సుకి కిత కితలు పెట్టింది. కళ్ళు చెమ్మగిల్లేయి సరోజినికి

కెమిస్టు గారి కుటుంబం గుర్తుకొచ్చింది.

ఇప్పుడు వాళ్ళెలావున్నారో? ఏఁవనుకుంటున్నారో!

అంటూ కళ్ళు ముందాడింది.

"ఇదిగో....ఏవండోయ్... మిమ్మల్నే బంగారం షాపులో మీ భార్యా మణి గారు మూర్ఛ పోయేరట!"

గల గల మని ఫోనులో విన బడ్డ ఆ నవ్వు మళ్ళీ చెవిలో గింగురుమంది. నోట్లో కొంగు అడ్డు పెట్టుకుని నవ్వాపుకో లేక వగల బడే ఆ యిల్లాలు రూపం దిద్దుకుని ప్రాణం పోసుకుని సరోజిని కళ్ళ ముందు కదలాడింది.

ఇంకా నవ్వుతోందా?! అనుమానం తొంగి చూడ లేదా! .. ఎంత సేపు నవ్వేయ్యగలదు? చిరుకోపం ఎర్రజీర చూపుల్లో జారబడుతోంది కంటి కొసని కన్నీటి ముత్యం వ్రేలుతోంది

చీఫ్ కెమిస్టు గారేం చేస్తున్నారో? పాపం వెర్రిముండా కొడుకు గానుగలో పడ్డ చెరుకు ముక్కలాగ కిర కిరలాడి పోయుంటాడు. ఇంటావిడి ఓ ఆట ఆడిం చేసుంటుంది.

వస్తున్న నవ్వాపుకోలేక పోయింది సరోజిని. బుర్రలో చొంగలు కక్కుతూ పరుగులెత్తే ఆలోచనల గుర్రాలకి పగ్గాలు వేయలేక పోయింది.

"ఇదిగో ....మిమ్మల్నే.... ఏవిటా పరాకు? ...ఎవరండీ ఆ భామామణి!"

"యక్షిణి . గంధర్వకన్య . ..నన్ను చూసి వుండ బట్టలేక దేవలోకంలోంచి జారి పడింది "

"ఆహాఁ అలాగేం ..పాపం మిమ్మల్ని వలలో వేసుకోడానికి దేవలోకంలోంచే దిగి రావాలన్న మాట' భూష్మోదున్న వాళ్ళు చాలరా' బొల్లి బొల్లి కబుర్లు చెప్పి నవ్వులాటలో దించేసి కప్పదాటెయ్యకండి! యింతకీ ఎవరండీ ఆవిడగారూ? అబ్బ చెబుదురూ మీ హాస్యానికేంగాని.'

"ఎవర్తో నాకేం తెలుసూ? దాటినపోయే

---

## ఇండెఫినిట్రిక్

'నువ్వెప్పుడైనా ఎక్కడైనా ఇంవరలో పనిచేసేవా?' అంటూ ముద్దాయి ప్రశ్నించేరు జడ్జిగారు.

'ఆఁ .. అప్పుడప్పుడు సేసేవాడ్నండి' ముద్దాయి జవాబు

'ఏం చేసేవాడివి,'

'ఆపీ యాపీ సేస్తానండి '

'ఎక్కడ?'

'అక్కడా ఇక్కడా సేసేవాడ్నండి.'

'సరే—ఇకన్ని కొట్లో పెట్టండి!' అన్నారు జడ్జిగారు.

'మళ్లీ యిడుదలెప్పుడు బాబూ?'

'ఎప్పుడో ఒకప్పుడు చేస్తాంలే!'

దేదో పేలిందని నా ప్రాణాలు తోడేస్తు న్నావేమిటి మధ్యన!"

"ఎవర్తోనా?....దారిన పోయేదా! ఊళ్ళో ఎంతమంది లేరూ? తమర్నే వల చింటేం? ఇంతమందుండగా తమ పేరే చెప్పుకోవాలా? పాపం "

"ఆఁ ఆఁ. నవమన్మధుణ్ణని "

"అబ్బో అబ్బో!"

"నా ఖర్మ."!

"కాదండీ నా ఖర్మ పురుళ్లూ, పుణ్యాలూ, చాకిరీలూ సంసారం మమ్మల్ని పీల్చి పిప్పి చేసేస్తుంటే లక్క బొమ్మల్లా పై పై మెరుగుల్తో టింగురంగాయని వేళాపాళా లేకుండా బజార్లు పట్టి మేమెలా తిరగ్గలం? మమ్మల్ని చూస్తే మొహం మొత్తుతుంది. మొత్తదూ మరి? యీ బతుక్కి యిదొక్కటే తక్కువ "

"ఏమిటే పీ కాకిగోలా మతీ సుతీ వుందా లేదా? ఆడదీ అనుమానం అన్నా రందుకే, తిన్నదరగక వూరికే కల్పించు కొని ఎందుకలా వుర్రెట్టుకుంటావూ? ఛీ ఛీ, అనుమానాలూ అసూయలూ అబ్బబ్బ! యిల్లు నరకం చేసి పారేస్తారు."

"అవున్లెండి ఆడదంటేనే అలుసూ ఆడదానికి అనుమానమా? అసూయా? బయటకెళితే ప్రియురాలుండాలి. మిమ్మల్ని నమ్మమనందా?"

"ఛీ! నోర్ముయ్!"

"ఆ మాటే నేననేస్తే? మీ గుణం నే నెరగనా?"

"అనవే అనూ.. అబ్బబ్బ!"

పచ్చని సంసారంలో ఎంత చిచ్చు పెట్టింది మీనాక్షి? ఎన్ని కొంపల కిలా అగ్గిపెడుతోందో?

పెళ్ళాన్ని సముదాయించేసరికి ముప్పు తిప్పలు పడి మూడు చెరువుల నీళ్ళు తాగుంటారు కెమిస్టుగారు. పాపు వాళ్ళని మభ్యపెట్టడానికి కెమిస్టుగారి భార్యనని కల్పించి నాటకం ఆడుంటుంది మీనాక్షి. అమాయకంగా గీసి పారేసిన అగ్గిపుల్ల కొంపకి నిప్పెట్టింది. మంచి జోకే-నవ్వు కుంది సరోజని.

ఫోను రింగవుతోంది ఆ గింగురులో సరోజిని ఆలోచనలు చెల్లా చెదురై పోతు న్నాయి

జలతారు మచ్చలూ నిలువెల్లా పచ్చలూ, పసిడి మెరుగులూ, అన్నీ ఎండ మావులేనా? ఎందర్ని బుట్టలో వేసింది మాయలేడి! సిగ్గూ శరం లేక కెమిస్టు గారి పెళ్లాన్నని మరీ చెప్పుకు తిరుగు తోంది ఛీ ఛీ! ఏం ఆడదిరా బాబూ!— అనుకుంటూ.

"ఎస్ సరోజినీ స్పీకింగ్ " అని ఫోనందుకుంది.


"ఓ మీరేనా డాక్టర్?"

"ఆఁ నేనే మీ రెవరూ? ఏం కావాలి?"

"మినాక్షెలావుంది డాక్టర్?"

"మీనాక్షి!.... మీరెవరూ?"

"నేనా.... నేమా.... నేమా.... పిరా




మిక్స్ చీఫ్‌కెమిస్టుని"

"వాట్ . మీరా! .. మీరేనా!"

కలకరిగిపోయింది ఊహలు చెదిరిపోయేయి.

ఒక్కక్షణం తబ్బిబ్బైనాన్చి

'ఓ మీరేనా ఎవరో అనుకున్నానండీ . మీనాక్షి? ఓ షియాజ్.... అల్‌రైట్ డోన్ట్‌వర్రీ' అనివెంటనే సద్దుకుని చనువులోకి దిగిపోయింది సరోజిని

"థేంక్యూ డక్టర్ థేంక్యూ "

"మీనాక్షి మీకేఁవవుతారు కెమిస్టుగారూ? .. మీ ఆఁ?" అర్థాంతరంగా ఆగిపోయింది సరోజిని.

"ఆఁ ... ఆవిడా . నాకూ . చాలా కావలసిన.... ఆఁ . . నా " మధ్యలో నిక్కువవిలి" హాస్పటల్ రికార్డులో నాపేరు రానీకండేం అనవసరం .. ప్లీజ్ . బిల్లుమాత్రం నాఆఫీసు ఎడ్రసుకి పంపండీ ఎంతైనాఫరవాలేదు కొంచెం స్పెషలుగా చూడండీ" జాలిగా ప్రాధేయపడుతున్నాడు కెమిస్టుగారు

"దానికేముందండీ? . మీరింతగా చెప్పాలా?. అవునూ . మీనాక్షమ్మగారూ.... మీ కదా? .. ఆవిడికేం లేదా పోదా?... ఎందుకిలాంటి వస్తే సేరూ?" అంది సరోజిని మామూలు కబుర్లలోకి దింపుతూ, ప్రక్కనే బెడ్‌మీద పడుకున్న మీనాక్షి మాటమరిచిపోయి.

"అదా .. ఎంతమొత్తుకున్నా అదివినిపించుకోదు డాక్టర్ ఎన్నిసార్లోచెప్పేను దానికదోసరదా అదేదో జబ్బువుంద

టగా?''

"క్లెప్టోనియా ."

"ఆఁ ఆఁ అదే అదే"

"అయివుంటుంది లెండి . లేకపోతే ఆవిడకేం ఖర్మంవండీ నిక్షేపంలా మీరుం డగా . నాకు తెలీకడుగుతానూ ఆరో గంవున్నవాళ్ళు చిన్న చిన్న పిన్నులూ, చెంచాలూ పెన్నులూ వాచీలు కొట్టేస్తారని విన్నాను కానీ గొలు సులు మారకంకూడా చేస్తారన్నమాట"

"దానికాపిచ్చి . నాకు న్నాను జబ్బు లక్షణాలు మనిషి తత్వాన్ని బట్టి మారు తుంటా యనుకుంటాను"

"అవున్లెండి హోదాలతోబాటు జబ్బుల అంతస్తులుకూడా పెరిగిపోతుం టాయి పోనీలెండి దానికేంగానీ . మీ మీనాక్షిని చూడ్డానికిరారూ?"

"వస్తాను డాక్టర్ . ఏం యింత యివాళరాలేను రేపు బాగా పొద్దు పోయింతరవాతకాని రాలేను ఏం అలారావచ్చా?"

"అవును పాపం చీకటి పడితేగాని రాలేరు . మీకు తీరుబడేదీ? . ఓ అలాగే రండి" అని ఫోనుదించేసి.

"రాస్కెల్స్! ముసుగేసుకుని గాని పైకిరాలేరు .. చీకటిలోగాని నిర్భయంగా వీధిలోకిరాలేరు." అనిపొరవిడిచిన పాము లాగ బుసలుకొడుతూ

"చాటుమాటు సంసారులూ.... మేలి ముసుగుల్లో దొంగలాటలూ!.... ఛీఛీ! అబద్ధపుబతుకులూ! .. భర్తాపిల్లలూ యిల్లూవాకిలీ మాయదారి సంసారాలూ అని వెర్రిబాగుల ఆడది కల్పించుకుని మురిసి పోయే ఎండ మావులు. అన్నీ దొంగ నాటకాలు కాకిబంగారం మెర మెరలు వజ్ఞబుడగలో రంగులు ఎవర్ని నమ్మాలి? మైగాడ్! ఏంపెళ్ళిళ్లో .. ఏంబతుకులో! హయ్యో ఆడది!. వెర్రి బాగుల్ది" అని ఆవేశంలో ఎగవూపిరి తీసు కుని అలసిపోయి తలపట్టుకుని ఆనుకో కుండా బెడ్ వేపు తిరిగి చూసింది సరోజిని.

---

"విద్య వలన ప్రజలు తేలికగా నడుప బడతారు కాని తోలబడరు. అలాగే విద్యావంతులయిన ప్రజలు పరిపాలించబ డతారు గాని బానిసలుగా చేయబడలేరు"

—బ్రోగామ్.

---

పసరు పచ్చికలాంటి రగ్గు పొత్తిళ్ళు చప్పబడిపోయి మాయలేడి మటుమాయమై పోయింది

"నర్స్! మీనాక్షి! మీనాక్షి కనబడదేం? ఏదీ ఎక్కడికెళ్ళింది? అయిపే! గోనర్స్! రనవ్ .పైండవుట్ ఓ బ్లెగర్డ్స్!' అని తెల్లబోయి వరండా పిట్టగోడ దగ్గరకి పరి గెత్తి చూసింది సరోజిని కంగారు పడి.

తలెత్తుకోలేక సిగ్గుపడుతూ, మొహం దించేసుకుని పైట చెంగుతో కళ్లొత్తు కుంటూ అప్పుడే గేటుదాటి వెళ్ళిపోతోంది మీనాక్షి. గుండెలు కొట్టుకుంటూ నర్సు వెనక పరిగెడుతోంది.